ప్రజాశక్తి
మంగళవారం 14 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ముగిసిన మండలి పోలింగ్

- 'గ్రాడ్యుయేట్'కు పోలైన ఓట్లు 69.23 శాతం..
- ఉపాధ్యాయులవి 91.40 శాతం
- ఒంగోలులో 'సెయింట్ థెరిస్సా' బూత్ వద్ద ఉద్రిక్తత
- బాలినేని, దామచర్ల రాకతో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ
- పలుచోట్ల పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు పాలకపక్ష ఎమ్మెల్యేల హడావుడి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మండలి పోలింగ్ ముగిసింది. పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినా పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు తప్పలేదు. రాజకీయపార్టీల మోహరింపు పలుచోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. పాలకపక్ష ఎమ్మెల్యేలు పలుచోట్ల పోలింగు కేంద్రాల్లోకి అనుచరులతో వెళ్లేందుకు ప్రయత్నాలు చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో కొన్నిచోట్ల.. తెలుగుదేశం కార్యకర్తలు అభ్యంతరం చెప్పడంతో మరికొన్నిచోట్ల ఉద్రిక్తత పరిస్థితులు దారితీశాయి. అయితే పోలింగునకు ఎలాంటి అవరోధాలు కలగలేదు. పోలింగు ప్రశాంతంగానే సాగింది.

ఒంగోలు నగరంలో వైసిపి, తెలుగుదేశం కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మార్కెట్ సెంటర్‌లోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో ఏర్పాటుచేసిన బూతుల వద్ద గొడవలు జరిగాయి. ఓటేసేందుకు వెళుతున్న కొందరిపై తెలుగుదేశం కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేశారు. తమ ఓటర్లను ఆపుతారా? అంటూ వైసిపి కార్యకర్తలు వాగ్వావాదానికి దిగారు. దీంతో రెండు గ్రూపుల మధ్య తోపులాటలు జరిగాయి. ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కొద్దిసేపటికి మాజీ మంత్రి బాలినేని, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అక్కడకు చేరుకున్నారు. దీంతో రెండు గ్రూపుల మధ్య తోపులాటలు జరిగాయి. నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. దామచర్లతో పాటు తెలుగుదేశం నేతలను పోలీసులు బలవంతంగా పక్కకు పంపారు. అప్పటికే బాలినేని రావడంతో ఉద్రిక్తత తలెత్తింది. ఇద్దరూ అక్కడకు రావడంతో పరిస్థితి కాసేపు అదుపుతప్పింది. వైసిపి కార్యకర్తలు రెచ్చిపోయారు. తెలుగుదేశం కార్యకర్తలపై దాడి చేశారు. ▶ 2లో

ఓటేసిన పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న ఒంగోలు మేయర్ గంగాడ సుజాత

ఓటు వేస్తున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలులో 'సెయింట్ థెరిస్సా' పోలింగ్ బూత్ వద్ద వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య వివాదం నేపథ్యంలో ఘటనాస్థలానికి వచ్చిన దామచర్ల, బాలినేని

ఒంగోలులో ఓ పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు

పిల్లలకి ఎలుకల మందు తాపి..

- తానూ తాగి..ఆత్మహత్యాయత్నం
- ఒక చిన్నారి మృతి
- తల్లి, ఇద్దరు చిన్నారుల పరిస్థితి విషమం
- కుటుంబ కలహాలే కారణం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ముగ్గురు పిల్లలకి ఎలుకల మందు తాపి.. తల్లి తాను కూడా ఎలుకల మందు తాగి.. ఆత్మహత్యకు యత్నించింది. బాలుడి పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. తల్లి, మరో ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన మండలంలోని రాపర్ల గ్రామంలో సోమవారం జరిగింది.

రాపర్ల గ్రామానికి చెందిన పెరిగల ప్రవీణ్‌కుమార్, సామ్రాజ్యం భార్యభర్తలు. వీరిద్దరి మధ్య ఇటీవల గొడవలు చోటుచేసుకున్నాయి. ఈ వివాదం కారణంగా తీవ్రంగా మనస్తాపం చెందిన సామ్రాజ్యం సోమవారం నాడు భర్త బయటకు వెళ్లిన తర్వాత తన ముగ్గురు పిల్లలైన కుమారుడు యోగేష్(5), సర్మిళ (3), వసుమతి(1)కి ఎలుకల మందు తాపింది. అనంతరం తాను కూడా తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుమారుడు యోగేష్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మతి చెందారు. తల్లి, కుమార్తెలు ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

నిరుద్యోగుల్ని మోసగిస్తున్న ప్రభుత్వం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- మర్రిపూడి

ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి.. నిరుద్యోగ యువతను ప్రభుత్వం మోసం చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మర్రిపూడి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డిగ్రీ అర్హత లేనప్పటికీ చాలా మంది పేరుతో నకిలీ ఓట్లను పెద్దఎత్తున చేర్చారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసు యంత్రాంగం ఓ పార్టీకి కొమ్ము కాస్తోందన్నారు. సాక్షాత్తూ మంత్రులు సైతం డబ్బులు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లను అరికట్టడంలో ఎన్నికల సంఘం విఫలమైందన్నారు. దొంగ ఓట్లు చేర్పించేందుకు సహకరించిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. అనంతరం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లతో పాటు క్యూలో నిలబడి ఓటు వేశారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు శివరాజు శ్రీనివాసులు స్వగృహంలో ఆయనను పరామర్శించి.. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదిలిలో పోలింగ్ సరళిని వి.శ్రీనివాసరావు పరిశీలించారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాల్యాద్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు యం.రమేష్ ఉన్నారు.

పొదిలిలో పోలింగ్ సరళి గురించి తెలుసుకుంటున్న వి.శ్రీనివాసరావు

www.kimshospitals.com
KIMS HOSPITALS™
రక్తనాళ సంబంధిత వ్యాధుల చికిత్సల కొరకు

Dr. Narendranadh Meda
MS, DNB (Vascular)
Consultant Vascular &
Endovascular Surgeon

ప్రఖ్యాత వ్యాస్కులర్ &
ఎండో వ్యాస్కులర్ సర్జన్
డా॥ నరేంద్రనాద్ మేడా
కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్

మీరు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారా ?
మీకు కాళ్లలో వాపు, భారము మరియు రక్తనాళాలు ఉబ్బినట్టు ఉన్నాయా ?
మీకు నడిచేటప్పుడు పిక్కలలో లేదా తొడలలో నొప్పిగా అనిపిస్తుందా ?
మీకు శరీరంలో రక్త ప్రసరణ సమస్య ఉందా ?
షుగర్ వ్యాధిగల వారికి కాళ్ళ మీద పుండ్లు మానడం లేదా ?

ఈ సమస్యలతో మీరు బాధపడుతున్నట్లయితే సంప్రదించండి.
16-03-2023వ తేదీ, ప్రతినెల 3వ గురువారం నాడు, ఒంగోలు
కిమ్స్ హాస్పిటల్స్ నందు అందుబాటులో ఉంటారు.
ఉ॥ 9 గం॥ నుండి సా॥ 5 గం॥ల వరకు
వివరములకు
70958 78686, 88866 67917
08592 66 77 88
క్రిష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్
యస్.హెచ్-5, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వెనుక,
ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523 001
సికింద్రాబాద్ | కొండాపూర్
నెల్లూరు | రాజమండ్రి | శ్రీకాకుళం | ఒంగోలు | వైజాగ్ | అనంతపురం | కర్నూలు

ముగిసిన మండలి పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఒకరిద్దరు గాయపడ్డారు. దామచర్ల అక్కడ ఉండగానే 'బాలినేని జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ప్రశాతంగా పోలింగు జరుగుతుంటే ఓర్వలేకనే బాలినేని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని దామచర్ల ధ్వజమెత్తారు. పోలీసుల కాన్వాయ్‌తో బాలినేని రావడం ఏమిటని ప్రశ్నించారు. డిఎస్పీతో పాటు పలువురు అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఓ దశలో స్వల్పంగా లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. కొద్దిసేపటికి రెండు గ్రూపులనూ పంపించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు ఎస్పీ మల్లికగర్గ్ వెల్లడించారు. పొదిలిలోనూ వైసిపి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పోలింగ్ కేంద్రంలోకి వెళుతుండగా తెలుగుదేశం కార్యకర్తలు అభ్యంతరం చెప్పారు. కాసేపు అక్కడా ఉద్రిక్తత చోటుచేసుకుంది. కనిగిరిలోనూ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. మిగతా చోట్ల ప్రశాంతంగానే పోలింగ్ జరిగింది.

పోలింగు సరళి చూస్తే ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఉదయం నుంచే వేగంగా పోలింగ్ సాగింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ ఉదయం మందకొడిగా సాగింది. కేంద్రాలకు సమీపంలో పార్టీల తరపున శిబిరాలు పెట్టి ఓటర్లకు స్లిప్పులు అందజేశారు. కేంద్రం లోపల అధికారులు కూడా స్లిప్పులు ఇచ్చారు. ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా నివాసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మద్రిపూడి మండలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరెడ్డి కనిగిరిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒంగోలులో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల, పార్టీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నియోజకవర్గాల్లో ఓట్లేశారు. మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, ఆయన భార్య ఇద్దరూ ఓటేశారు. కనిగిరిలో ఉగ్రనరసింహారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ ఇతర ఉన్నతాధికారులు ఓటేశాక పోలింగు సరళిని పర్యవేక్షించారు. పలు కేంద్రాలను సందర్శించారు. ఏర్పాట్లు పరిశీలించారు.

పోలింగ్ ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 24.63 శాతం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి 11.37 శాతం జరిగింది. 12 గంటలకు ఉపాధ్యాయ పోలింగ్ 55.05 శాతం జరగ్గా గ్రాడ్యుయేట్‌కు 28.62 శాతం జరిగింది. 2 గంటలకు ఉపాధ్యాయ పోలింగు 77.49 శాతం జరగ్గా గ్రాడ్యుయేట్ పోలింగు 48.15 శాతమే జరిగింది. సాయంత్రం 4 గంటలకు ఉపాధ్యాయ పోలింగ్ 91.40 శాతం జరగ్గా.. గ్రాడ్యుయేట్ పోలింగ్ 69.23 శాతం జరిగింది.

బాపట్లలో పట్టభద్రుల పోలింగ్ 74.53 శాతం

బాపట్ల జిల్లా: బాపట్ల జిల్లాలో శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ సమయం నాలుగు గంటలతో ముగిసినప్పటికీ రాత్రి 8 గంటల వరకు కొన్ని కేంద్రాల్లో పోలింగ్ కొనసాగింది. మొత్తంగా బాపట్ల జిల్లాలో పట్టభద్రుల ఓట్లు 74.53 శాతం పోలయ్యాయి. జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓట్లు 26,390 కాగా ఇందులో 19,667 ఓట్లు పోలయ్యాయి. జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓట్లు ఉదయం 10 గంటలకు 10 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 22 శాతం, మధ్యాహ్నం 2 గంటలకు 39 శాతం, సాయంత్రం 4 గంటలకు 52 శాతం ఓట్లు పోలయ్యాయి. తుదిగా పట్టభద్రుల ఓట్లు 74.53 శాతం పోలయ్యాయి.

పావులూరి రామలక్ష్మమ్మ మృతి

ప్రజాశక్తి-ఒంగోలు

నగరానికి చెందిన పి.చిరంజీవి తల్లి పావులూరి లక్ష్మమ్మ(84) సోమవారం రాత్రి స్థానిక కర్నూలు రోడ్డులోని వారి నివాసగహంలో మతిచెందారు. ఈమెకునలుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. ఆమె మృతికి టీడీపీ నేత దామచర్ల జనార్ధన్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మానందంతో పాటు పలువురు నివాళులర్పించారు.

రామలక్ష్మకమ్మ (ఫైల్)

ఓటు వేయలేకపోయిన పట్టభద్రులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అధికారుల తప్పిదంతో ఇద్దరు ఓటు హక్కును వినియోగించుకోలేక పోయారు. పట్టభద్రులు ఓటు వేసేందుకుపోలింగ్ కేంద్రాల వద్ద వచ్చి క్యూలైన్ నిలబడ్డారు. అనంతరం ఓటు వేసేందుకు అక్కడి నుంచి మరో పోలింగ్ కేంద్రానికి పంపారు. అప్పటికి సమయం 4.25 నిమిషాలు అయ్యింది. అక్కడికి వెళితే అక్కడ పోలింగ్ క్లోజ్ చేశామని అధికారులు తెలిపారు. 4 గంటల లోపు లోపలికి వచ్చిన మహిళ ఓటరు పోలింగ్ రూమ్ తెలియక ఒక వైపు వెళితే అక్కడ కాదు అని చెప్పారు అదే అధికారులు. తీరా అక్కడికి వెళితే క్లోజ్ చేశాం అని ఎన్నికల అధికారులు చెప్పడంతో ఆమె ఓటు వేయకుండానే వెనక్కి వెళ్లిపోయింది. అధికారులు, హెల్ప్ డెస్క్ సిబ్బంది ఇద్దరు వారి ఓటును వేయకుండానే వెనుదిరిగారు.

జరుగుమల్లి : మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామానికి చెందిన మక్కెన సంధ్యారాణి తన ఓటు హక్కును వినియోగించు కొనేందుకు తనభర్త మదన్‌తో కలిసి బెంగుళూరు నుంచి గ్రామానికి వచ్చింది. ఓటు వేసేందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్దకు మధ్యాహ్నం 3.30 గంటలకు వెళ్లి కూలో నిలబడింది. అయితే ఆమె 83వ నంబరు పోలింగ్ కేంద్రానికి బదులుగా 83ఎ నంబరు పోలింగ్ కేంద్రం వద్ద నిబడింది. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లగా 83వ నంబరు పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని అక్కడి సిబ్బంది చెప్పారు. దీంతో ఆమె 83వ నంబరు పోలింగ్ కేంద్రానికి వెళ్లగా అప్పటికే సమయం అయిపోయిందని అధికారులు చెప్పారు. దీంతో చేసేది లేక నిరాశతో వెనుదిరిగింది.

ఓటు వినియోగించుకోలేక పోయిన వ్యక్తి

మక్కెన సంధ్యారాణి

ఒక ఓటు ఉంటే మరో ఓటు గల్లంతు

పలువురు ఉపాధ్యాయుల ఆవేదన

ప్రజాశక్తి-టంగుటూరు

ఎంఇఒ ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే తాము ఓటు హక్కును కోల్పోయామని పలువురు ఉపాధ్యాయ ఓటర్లు ఆవేదన చెందారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పలువురు ఉపాధ్యాయులకు పట్టభద్రుల ఓటు ఉంటే ఉపాధ్యాయ ఓటు, ఉపాధ్యాయ ఓటు ఉంటే పట్టభద్రుల గల్లంతైనట్లు వారు తెలిపారు. మండల పరిధిలోని ఎం నిడమలూరుకు చెందిన ఉపాధ్యాయుడు తాటికొండ వెంకట శేషయ్య, టంగుటూరుకు చెందిన పమిడి రాజసులోచన అనే ఉపాధ్యాయులకు ఇలాంటి పరిస్థితి ఎదురైంది. తమకు ఓటు హక్కు కల్పించాల్సిందేనని తహశీల్దార్ కె. చిరంజీవి వద్ద భీష్మించారు. ఓటర్ల మార్పులు చేర్పులకు చివరి అవకాశంగా ఉన్న ఫిబ్రవరి 23లోపు తాము దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమ ఓట్లను తిరస్కరించినట్లు తెలిపారు. దీనిపై తహశీల్దారు కె చిరంజీవి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఓటు ఉండి తిరస్కరణకు గురైన వారికి ఓటు హక్కు కల్పించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని, జాబితా అసలు పేరే లేని వారికి తాము ఓటు హక్కు ఎలా కల్పించగలమని తహశీల్దారు వారికి వివరణ ఇచ్చారు.

ఏజెంట్ల అనుమతికి పేచీ

అభ్యర్థి సంతకం ట్యాలీ కాలేదంటూ మెలిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కేంద్రం అధికారి అత్యుత్సాహం ప్రదర్శించారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి సంబంధించిన ఏజెంట్ నియమాక పత్రంపై అభ్యర్థి సంతకం ట్యాలీ కాలేదంటూ అనుమతి నిరాకరించాడు. ఈ విషయంపై తహశీల్దారు రవీంద్రారెడ్డి జోక్యం చేసుకొని సంతకాలు పరిశీలించి ఏజెంటుగా అనుమతి ఇవ్వాలని తెలిపారు. అన్ని చోట్ల అనుమతిస్తే ఇక్కడ ఇదేమిటంటూ అధికారిని నిలదీశారు. దీంతో ఎట్టకేలకు పోలింగ్ ప్రారంభమైన అర్ధగంట త్వరగా ఏజెంట్‌గా ఉండేందుకు అనుమతి ఇచ్చారు.

ఎన్నికల చిత్రాలు

పోలింగ్ కేంద్రం సందర్శనకు వస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న బాపట్ల జిల్లా కలెక్టర్

కలెక్టరేట్ నుంచి సిసి కెమెరాల పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్

ఒంగోలులో ఎన్నికల రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

CHANGE OF NAME & D.o.B.

I, SWATHI, Spouse of Army No. 15323861N, Rank: HAV, CHALAMAIAH CH, R/o. Thurimella (V & Post), Cumbum Mandal, Prakasam Dist., hereby declare that I have changed my name from SWATHI to **CH. SWATHI**(as recorded in Aadhar Card) and Date of Birth from 01-01-1987 to **16-04-1988.** Jurrala Ramu, Notary, bearing No.12AB 558797, Dt.21.02.2023.

గుంతలమయంగా బస్టాండ్ ఆవరణ

ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణ గుంతలమయంగా మారింది. బస్సులో బస్టాండులోకి వెళితే ఒళ్లు హూనం అవుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ ఆవరణలోని ప్రాంతమంతా గుంతలమయంగా మారిందని చెప్పారు. సంవత్సరాల తరబడి పరిస్థితి ఇలాగే ఉందని అన్నారు. బస్టాండ్ లోపలకు బస్సులో ప్రయాణించాలంటే ఒళ్ళు నొప్పులు వస్తున్నాయని అవేదన వ్యక్తం చేశారు. 90వ దశకంలో కొత్త బస్టాండ్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ బస్టాండ్‌ను వినియోగిస్తున్నారు బస్ స్టాండ్ ప్రాంతం సిమెంట్ ఫ్లోరింగ్ అంతా పగిలిపోయింది. దీంతో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. సంవత్సరాలుగా పరిస్థితి ఇలాగే ఉంది. కనీసం గుంతల పూడ్చకపోవడంతో బస్సులో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం అటు చీరాల, ఇటు పొన్నూరు, రేపల్లె ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. అయినా కూడా పరిస్థితిలో మార్పు లేదు. నూతన జిల్లాగా ఏర్పడ్డాక కూడా పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. ఆర్టీసి జిల్లా అధికారి కార్యాలయంతో పాటు, డిపో మేనేజర్ కార్యాలయం సైతం ఈ బస్టాండ్ అవరణలోనే ఉన్నాయి. జిల్లా ఏర్పడ్డాక బస్ సర్వీసులు పెరిగాయి. నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తూ పోతుంటారు. అయినా కూడా ఫ్లాట్ ఫారం, ఆవరణ మరమ్మతులు చేయడం లేదు. దీంతో ప్రజలు బస్సులో ఈ ప్రాంతానికి రావాలంటేనే భయపడుతున్నారు. అలాగే బస్టాండ్‌లో ఎన్నో సమస్యలున్నాయి. జిల్లా కేంద్రంగా ఉన్న బాపట్ల పట్టణంలో బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎటువంటి నిర్వహణ లేకపోవడంతో అపరిశుభ్రంగా ఉంది. సంవత్సరాల తరబడి సమస్యలతో సతమతమవుతోంది. జిల్లా కేంద్రంలో ఉండాల్సిన విధంగా బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

నిర్వహణ సరిగా లేని బాపట్ల ఆర్‌టిసి బస్టాండు

అధ్వానంగా బస్టాండు ఆవరణలోని రోడ్డు

గంజాయి స్థావరంపై పోలీసుల దాడి

- 17 కేజీల గంజాయి, 2 కత్తులు, 40 బంగారు పూత నాణేలు స్వాధీనం

- నిందితులు రిమాండ్‌కు తరలింపు

ప్రజాశక్తి-చీరాల

గంజాయి స్థావరాలపై ఈపురిపాలెం ఎస్ఐ జనార్ధన్ మెరుపు దాడులు నిర్వహించారు. గవినవారిపాలెంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ సీఐ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈపూరుపాలెం ఎస్ఐ జనార్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏడుగురు యువకులు శనివారం రాత్రి గవినివారి పాలెం - దేవినూతల ప్రాంతాల మధ్య అర్ధరాత్రి సమయంలో సంచరిస్తుండగా అందిన సమాచారం మేరకు రూరల్ సిఐ మరియు సిబ్బంది దాడులు నిర్వహించి వారి వద్ద 17 కేజీల గంజాయి, 40 బంగారు పూత పూసిన నాణేలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని వీరివద్ద రెండు కత్తులు కూడా స్వాధీనం చేసుకుని విచారణ అనంతరం అదివారం రాత్రి న్యాయమూర్తి వద్ద హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

కాలిపోయిన 108 వాహనం

108 అంబులెన్స్ పేలి బ్యార్నీలు దగ్ధం

ప్రజాశక్తి-పామూరు

108 అంబులెన్స్ పేలిన సంఘటనలో బ్యార్నీలు దగ్ధమై లక్షలలో నష్టాలు వాటిల్లిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ ఒక పేషెంట్‌ను వదిలేందుకు కంభాలదిన్నె పంచాయతీలోని రజాసాయిపేట గ్రామంలో వదిలి పెట్టి వస్తుండగా మంటలు వచ్చి ఒక్కసారి అంబులెన్స్ పేలటంతో చుట్టూ ఉన్న బ్యార్నీలు దగ్ధమయ్యాయి. ఆ పక్క ఉన్న తాడినేని వరదయ్యకు మంటలు అంటుకుని తీవ్రగాయాలు కావడంతో పామూరులో ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు పంపిస్తామని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని..

విజయవంతం చేయండి: డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద నులిపురుగుల నివారణ దినోత్సవ గోడ ప్రతులను ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో మూడు లక్షల ఇరవై వేల పైబడి విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వారందరికీ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందిస్తున్నామన్నారు. జిల్లాలో 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ మాత్రల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒకటి నుంచి 19 యేళ్ల విద్యార్థులందరికీ ఈ టాబ్లెట్స్ అందేలాగా చర్యలు తీసుకున్నామన్నారు. 25 మండలాలకు ఈ మాత్రలు అందజేశామన్నారు. నులిపురుగుల నివారణకు వైద్య శాఖకు సంబంధించి జిల్లాలో డివిజన్ వారీగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఈ టాబ్లెట్స్ వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. వీటి వాడకం రేపటి తరం ఆరోగ్య రక్షణకు దారి చూపిస్తుందని పేర్కొన్నారు. అపరిశుభ్రత వల్ల చిన్నారుల్లో నులిపురుగుల సమస్య తీవ్రంగా మారుతుందన్నారు. తొలి దశలోనే సమస్యను అరికట్టాలని, లేకపోతే అనారోగ్య సమస్యలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. ఈ మాత్రల వినియోగంపై దగ్గరలోని యుపీహెచ్‌లో మరింత సమాచారం తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి వెంకటేశ్వరావు, రోహిణి రత్నకుమారి, ఎం సౌజన్య, ఎన్‌డిడి ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ ఎన్ కోటబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల నివారణ గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు

పర్చూరులో ఎమ్మెల్సీ ఎన్నికల సరళి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఏలూరి

'పర్చూరు'లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోమవారం పర్యటించారు. అడుసుమల్లికి చెందిన టిడిపి బాపట్ల పార్లమెంటరీ బిసి సెల్ కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు తండ్రి శంకర్రావు మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మండలంలోని వీరన్నపాలేనికి చెందిన బండ్లమూడి రామనాథంబాబు మరణించగా ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఇదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కోట వెంకన్న అనారోగ్యంతో ఉండటంతో ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పర్చూరు ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కె శివ, అప్పలనేని నరేంద్రకుమార్, ఎవి కృష్ణ, కారుమూడి కృష్ణారావు, అప్పలనేని వెంకటేశ్వర్లు, గోరంట్ల రామకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'సారథులు' ప్రజలకు సేవలందించాలి: మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గృహ సారథులు 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రజలకు సేవలు అందించాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలోని సీతారాముల కల్యాణ మండపంలో సోమవారం, వార్డు సభ్యులు, కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు వారికి పథకాలు అందించాలనే ఆశయంతో గృహ సారథులను నియమించారని చెప్పారు. ఇద్దరు వాలంటరీలకు ఒక గృహ సారథి ఉంటారని వీరు ప్రజల్లోకి వెళ్లి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి 175 సీట్లకు 175 సీట్లు గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వాలంటరీలు, సారథులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావటమే అంతిమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మాజీ శాసన సభ్యులు దేవినేని మల్లికార్జునరావు, పార్టీ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు

నిజాంపట్నం: నూతనంగా నియమతులైన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ మోపిదేవి మాట్లాడుతు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా భలోపేతం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వాలంటీర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావటమే అంతిమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ మదన్, నాయకులు ప్రసాదం వాసుదేవ, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మండలలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, వాలంటీర్లు, గహ సారథులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

పావులూరులో వైద్య పరీక్షలు చేస్తున్న కిమ్స్ వైద్య సిబ్బంది

పావులూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: వైద్య రంగంలో ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలం పావులూరు గ్రామ పెద్దల సహకారంతో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటికి సంబంధించిన పరీక్షలు, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ, విష జ్వరాలు లాంటి వ్యాధులకు వైద్యులు, పేషంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. రోగ నిర్ధారణ జరిగిన 30 మంది పేషంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. క్యాంపులో డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాలజిస్ట్ రాణి, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 200 మందికి వైద్య పరీక్షలు చేశారు.

రాయప్రోలు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

'రాయప్రోలు'కు నివాళి

ప్రజాశక్తి-బాపట్ల: ఏ దేశమేగినా ఎందుకాలిడినా.. ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవము.. అంటూ నినదించిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు చిరస్మరణీయులని బాపట్ల మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం బి రాజశ్రీ అన్నారు. సోమవారం రాయప్రోలు సుబ్బారావు 131వ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో రాయప్రోలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజశ్రీ మాట్లాడుతూ ఆంధ్రజాతిని జాగృతం చేసిన వారిలో రాయప్రోలు అగ్రగణ్యులన్నారు. రాయప్రోలు బాపట్ల ప్రాంత వాసి కావడం, బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేయడం భావపురి వాసులకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఫోరమ్ కార్యదర్శి పీసీ సాయిబాబు, ఉపాధ్యాయులు కె శ్రీనివాసరావు, ఎండి సాదిక్, ఆదినారాయణ రావు, మూర్తి, జాన్ సయీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో పేరుకుపోయిన చెత్తా చెదారం

నామమాత్రంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-చెరుకుపల్లి: చెరుకుపల్లిలో పారిశుధ్య పనులు నామమాత్రంగా జరుగుతున్నాయి. ప్రధాన రహదారుల వెంబడి పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది లోపలి ప్రాంతాలలో సక్రమంగా చేయడం లేదు. అప్పుడప్పుడు మాత్రమే చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. పలు ప్రాంతాలు చెత్తతో నిండి దుర్గంధభరితంగా మారాయి. స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ సిబ్బంది సక్రమంగా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. అసలే పలు రకాల వైరస్‌లతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఈ మురికి కూపాలతో మరింతగా ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య పనులు చేయించి వ్యాధులు ప్రబలకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- సిబ్బంది పనితీరుపై ఆర్‌డిఒ అసహనం
- బూత్‌లను పరిశీలించిన ఎస్పీ

ప్రజాశక్తి-పర్చూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. పర్చూరులో ఓటింగ్ సరళి మందకొడిగా సాగటంపై ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. ఓటు వేసేందుకు గంటల తరబడి వరుసలో నిలబడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ రవీంద్ర పోలింగ్ సిబ్బంది పనితీరుపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరగా జరిగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయ ఓటర్లు 79 మంది ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 74 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రంలో కర్లపాలెం డిప్యూటీ తహశీల్దారు షేక్ సలీమ పిఓగా బాధ్యతలు నిర్వర్తించారు. పట్టభద్రుల పోలింగ్ కేంద్రంలో నిజాంపట్నం ఎంపిడిఓ ఎన్ నాగలక్ష్మి పిఓగా వ్యవహరించారు. 1,190 మంది ఉండగా 902 మంది ఓటు హక్కు వినియోగించారు. వీరన్నపాలెం పోలింగ్ కేంద్రంలో 350 మంది పట్టభద్రులు ఉండగా 279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిజాంపట్నం తహశీల్దారు ఎం శిరీష పిఓగా విధులు నిర్వర్తించారు. పర్చూరు, వీరన్న పాలెం గ్రామాల్లో పోలింగ్ కేంద్రం సమీపంలో టిడిపి ఏర్పాటు చేసిన శిబిరాలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేరుకొని ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పిడిఎఫ్, వైసిపి, టిడిపి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటర్లకు స్లిప్పులు ఇచ్చే ఏర్పాట్లు చేసుకున్నారు. రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ, బాపట్ల సిఐ కృష్ణయ్య, పర్చూరు ఎస్ఐ సిహెచ్ ప్రసాదు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

బల్లికురవ రూరల్: బల్లికురవ మండలంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా బారులు తీరారు. ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ప్రశాంతంగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విశ్రాంత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దివ్యాంగులు, మహిళలు, యువకులు సాయంత్రం 7 గంటల వరకు క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలో మొత్తం గ్రాడ్యుయేట్స్ 1,138 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 870 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీచర్స్ 32 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 32 మందీ తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ వేమన తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉపాధ్యాయులు 102 మంది ఉండగా 99 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 97.05 శాతం పోలింగ్ నమోదైంది. పట్టభద్రులు 1231 మంది ఉండగా 947 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రుల్లో 76.92 పోలింగ్ నమోదైంది. పిడిఎఫ్, వైసిపి, టిడిపిలు శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఓటర్లకు స్లిప్పులు అందించాయి. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు టిడిపి శిబిరం వద్దకు చేరుకొని ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

పర్చూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రవీంద్ర

పర్చూరులో బారులు తీరిన ఓటర్లు

సంతమాగులూరు: సంతమాగులూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగినా, సాయంత్రం నాలుగు గంటల సమయంలో, పట్టభద్రులు క్యూలో బారులు తీరారు. అధికారులు క్యూలో ఉన్న వారు 6.30 గంటల వరకు తమ ఓటును వేశారు. మండలంలో 1,139 మంది పట్టభద్రులు ఓట్లు ఉండగా, 892 ఓట్లు పోలయి 78.3 శాతంగా నమోదయింది. అలాగే ఉపాధ్యాయ ఓట్లు 63 ఉండగా, 63 ఓట్లు పోలయి 100 శాతం నమోదయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నాగశివారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూర్తి బందోబస్తు నిర్వహించారు.

యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలో జడ్‌పి ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో 80 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 758 పట్టభద్రుల ఓట్లకు గాను 601 ఓట్లు పోలయ్యాయి. ఇది 79.18 శాతం. టీచర్ 27 ఓట్లకు గాను 24 ఓట్లు పోలయ్యాయి. ఇది 88 శాతం. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మీగడ వెంకటేశ్వరరెడ్డి, బాబు రెడ్డిల గెలుపు కోసం ప్రజా సంఘాల నాయకులు పోపూరి సుబ్బారావు, శ్రీనివాసరావు, రవి, రాఘవరెడ్డి తదితరులు కృషి చేశారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు యద్దనపూడిలో జరుగుతున్న పోలింగ్ సరళిని టిడిపి నాయకులను అడిగి తెలుసుకున్నారు.

డబ్బు, వెండి నాణేలు పంపిణీ

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

పట్టభద్రులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీవారు బరితెగించారు. ఓటుకు వెయ్యి రూపాయల నుంచి రూ.5000 వరకు పంపిణీ చేశారు. ఒక వెండి నాణెం (12 గ్రాములు) కూడా అందజేశారు. సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. వీరు పంపిణీ చేసిన నాణేనికి ఒకవైపు బికేసి మరోవైపు దేవుళ్ల బొమ్మలు ఉన్నాయి. మండలంలోని ఒక యువ నాయకుడు మరో నాయకుడితో కలిసి పంచినట్టు తెలుస్తుంది.

బల్లికురవలో ఓటేసేందుకు క్యూలో జనాలు

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్‌పి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న ఇంకొల్లులోని ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయ కేంద్రంలో 102, పట్టభద్రుల కేంద్రంలో 1,231 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా వకుల్ జిందాల్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని 40 పోలింగ్ కేంద్రాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్నామన్నారు. సమస్యాత్మకమైన ఇంకొల్లు, వేటపాలెం, చీరాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించామన్నారు. క్యూలైనులు, ఎన్నికల తీరును భద్రత చర్యలను పర్యవేక్షించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు భద్రతాపరమైన సూచనలు చేస్తూ ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం విధులు కొనసాగాలని, ఓటర్లు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఆయన వెంట చీరాల డిఎస్‌పి పి శ్రీకాంత్, రేపల్లె డిఎస్‌పి టి మురళీకృష్ణ, డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, ఇంకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి సూర్యనారాయణ, చీరాల 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ వి మల్లికార్జునరావు, చీరాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ మల్లికార్జునరావు, తహశీల్దారు పి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

ఇంకొల్లులో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ఓటు హక్కు కోసం ఐదు గంటల పాటు నిరీక్షణ

ప్రజాశక్తి-మేదరమెట్ల

సోమవారం జరిగిన శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ ఘోరంగా విఫలమైందని చెప్పవచ్చు. ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఒక ఓటరు సుమారు ఐదు గంటల పాటు వరుసలో నుంచోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మండలంలోని మేదరమెట్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో నైపుణ్యం లేని యంత్రాంగాన్ని నియమించటం, 1,338 ఓట్లు ఉన్న మండలంలో ఒకే బూత్ ఏర్పాటు చేయడం వంటి ఆలోచనా రహితమైన నిర్ణయాల వల్ల, ఓటర్లు నడి ఎండలో రోడ్డుపై ఐదు గంటల పాటు నుంచోవలసి వచ్చింది. దీనికి కారణం ఏది ఏమైనప్పటికీ సుమారు 100 నుంచి 150 మంది వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా వెనుదిరిగారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపు 664 ఓట్లు పోలయ్యాయి. అంటే సుమారు 50 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. నాలుగు గంటలకు సుమారు 500 మందిని పోలింగ్ స్టేషన్లోని ఆవరణలోకి నెట్టేశారు. దీంతో అక్కడ తిరుణాల వాతావరణం కనిపించింది. ఎన్నికల కమిషన్, ప్రభుత్వ అధికారులు అనాలోచిత నిర్ణయాలవల్లే ఓటర్లు ఇబ్బంది పడ్డారనే విమర్శలు వినవస్తున్నాయి. పోలింగ్ ఎన్ని గంటలకు పూర్తవుతుందో కూడా అర్థం కాని పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది.

మందకొడి పనితీరుతో తిరుణాళ్లగా మారిన పోలింగ్ కేంద్రం

పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఏఎస్‌పి

మేదరమెట్లలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ మహేష్ సోమవారం పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న తీరు గురించి తహశీల్దారు లక్ష్మీనారాయణతో మాట్లాడారు. పోలింగ్‌కు ఎక్కువ సమయం ఎందుకు పడుతోందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

73 శాతం పోలింగ్

మేదరమెట్లలో 1338 గ్రాడ్యుయేట్ ఓట్లకు గాను 980 (73.4 శాతం) పోలయ్యాయి. 96 టీచర్ల ఓట్లకు గాను 92 (93.8 శాతం) పోలయ్యాయి.

ప్రజాశక్తి 5
మంగళవారం 14 మార్చి 2023

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

చీమకుర్తిలో పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ

కంభంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి మీగడ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 1, 405 పట్టభద్రుల ఓటర్లకు గానూ 1,070 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 63 మందికి గానూ 59 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుల్లలచెరువు మండలంలో 696 పట్టభద్రులకు గానూ 556 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 25 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గానూ 24 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. త్రిపురాంతం మండలంలో 985 మంది పట్టభద్రుల ఓటర్ల గానూ 805 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 71 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దదోర్నాల మండలంలో 974 మంది పట్టభద్రుల ఓటర్లకు గానూ 780 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 102 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గానూ 94 ఓట్లు మంది ఓటు హన్కును వినియోగించుకున్నారు. పెద్దారవీడు మండలంలో 865 పట్టభద్రుల ఓటర్లకు గానూ 622 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఆయన తనయుడు ఆదిమూలపు విశాల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. **మార్కాపురం :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో పట్టభద్రుల ఓటర్లు 6,276 మందికి గానూ 4,663 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 548 మంది గానూ 507 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ సందర్శించారు. జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి పరిశీలించారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి పరిశీలించారు. ఎఎస్‌పి శ్రీధరరావు పర్యవేక్షణలో డిఎస్‌పి డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్, సిఐ ఎం.భీమానాయక్ సారథ్యంలో పట్టణ ఎస్‌ఐలు శశికుమార్, సువర్ణ, రూరల్ ఎస్‌ఐ ఆర్.సుమన్‌బందోబస్తు నిర్వహించారు. **మద్దిపాడు :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 1,376మంది పట్టభద్రుల ఓటర్లకు గానూ 1,078 మంది తమ ఓటు హకును వినియోగించు కున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 91మందికి గానూ 87మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. తహశీల్దారు జె.లక్ష్మి నారాయణ, బి.మరియాదాసు, హౌసింగ్ డిఇ శ్రీనివాస ప్రసాద్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. **సంతనూతలపాడు రూరల్ :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంగా ముగిశాయి. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తంగా 181 ఓటర్ల గానూ 163 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు .పట్టభద్రుల ఓటర్లు 2,324 మందికి గానూ 1,736 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. **కొత్తపట్నం :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. పట్టభద్రులు మొత్తం 1,376 మందికి గానూ 1,130 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 77 మందికి గానూ 75 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, వైసిపి నాయకుడు బాలినేని ప్రణీత్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. **నాగులుప్పలపాడు :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 114 మందికి గానూ 107 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఓటర్లు మొత్తం

చీమకుర్తిలో పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

2,102 మందికి గానూ 1,555 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. **కొనకనమిట్ల :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఓటర్లు మొత్తం 975 మందికి గానూ 748 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 30 మందికి గానూ 27 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దర్శి డిఎస్‌పి నారాయణస్వామి ఎరెడ్డి, సిఐ సుధాకర్‌రావు, తహశీల్దారు ప్రసాదరావు, ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. **టంగుటూరు :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 2,805 పట్టభద్రుల ఓటర్లకు గానూ 2,018 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 130 మందికి గాను 110 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. **పెద్దదోర్నాల :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 974 మంది పట్టభద్రుల ఓటర్ల గానూ 780 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 102 మంది ఉపాధ్యాయులు ఉండగా 96 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళావందనం, తహశీల్దారు వేణుగోపాల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పిటిసి డిఎస్‌పి రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు పోలీసు బందోబస్తు నిర్వహించారు. **జరుగుమల్లి :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 44 మందికి గానూ 43 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఓట్లు 1,494 మందికి గానూ 1,078 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. **కొండపి :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు మొత్తం 1,500 మందికి గానూ 1,125 మంది ఓటు హక్కును వినియోగించ ుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 52 మందికి గానూ 50 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. **వెలిగండ్ల :** ఎమ్మెల్సీ ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రులు మొత్తం 920 మంది గానూ 654 మంది, ఉపాధ్యాయులు 40 మందికి గానూ 38 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. **హనుమంతునిపాడు :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 632 పట్టభద్రుల ఓటర్లకు గాను 450 మంది, 21 ఉపాధ్యాయ ఓటర్లకు గాను 20 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 99 శాతం, పట్టభద్రులు 74.4 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. **సిఎస్.పురం :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రాడ్యుయేట్ ఓటర్లు మొత్తం 978 మందికి గానూ 637 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 46మంది మందికి గానూ 45మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ బాలకిషోర్, దిశ డిఎస్‌పి పోలురాజు పామూరు సిఐ శ్రీనివాసరావు పరిశీలించారు. **తర్లుపాడు :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు 867 మందికి గానూ 639 మంది తమ ఓటును వినియోగించుకొన్నారు. పురుషులు 492 మంది, మహిళలు 147 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యా యులు 40 మందికి గానూ 35 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవ్, తహశీల్దారు డిబివి.వరకుమార్ సందర్శించారు. **అర్ధవీడు :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు మొత్తం 820 గానూ 541 మంది పట్టభద్రులు ఓటును హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 44 ఉండగా, ఉపాధ్యాయులు 41 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు **కంభంరూరల్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాతంగా ముగిశాయి. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 257 మందికి గానూ 235 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టుభద్రులు మొత్తం 2,043 మందికి గానూ 1,555 మంది తమ ఓటు హక్కును నివియోగించుకున్నారు. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళి పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి. పరిశీలించారు. అనంతరం ఉద్యోగ, ప్రజా సంఘాలన ాయకులతో మాట్లాడారు. **దొనకొండ :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు 959 మందిగానూ 749, ఉపాధ్యాయ ఓటర్లు 24 గానూ 22 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు 78 శాతం, ఉపాధ్యాయ ఓట్లు 92 శాతం పోనట్లు తహశీల్దారు కాలే వెంకటేశ్వరరావు తెలిపారు.**పెద్దారవీడు :** ఎమెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం పట్టభద్రులు 865 మందిగానూ 622 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 20 మంది గానూ అందరూ తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ కేంద్రాన్ని స్పెషల్ కలెక్టర్ ఎం.సరళావందనం, తహశీల్దారు కృష్ణారెడ్డి సందర్శించారు. **శింగరాయకొండ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు 75 శాతం మంది, ఉపాధ్యాయులు 91 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84వ నంబరు పోలింగ్ కేంద్రంలో పట్టుభద్రులు 700 మందికి గానూ 504 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 85వ నంబరు పోలింగ్ కేంద్రలో 803 మందికి గానూ 598, 86వ నంబరు పోలింగ్ కేంద్రంలో 810 మందికి గానూ 636 మందికి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 206 మందికి గానూ 189 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తహశీల్దారు సిహెచ్ ఉష, సిఐ దాచేపల్లి రంగనాథ్ , ఎస్‌ఐ ఫిరోజా ఫాతిమా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. **పామూరు :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యాయ ఓటర్లు 127 మందికి గానూ 125 మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారు. పట్టభద్రుల ఓటర్లు మొత్తం 2,371కు గాను 1,682 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్ తన అనుచరులతో పోలింగ్ కేంద్రం రాడవంతో టిడిపి. పిడిఎఫ్ కార్యకర్తలు పోలీసులతో వాదనకు దిగారు. స్పందించిన ఎస్‌ఐ సురేష్‌యాదవ్ టిడిపి, పిడిఎఫ్ కార్యకర్తలకు సర్దిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది. **మర్రిపూడి :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఓటర్లు 733 మందికి గానూ 505 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 18 మందికి గానూ 15 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. **కొమరోలు :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు 903 మంది గానూ 637 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 49 మంది గానూ 48 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. **దర్శి :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు 3,043 మందికి గానూ 2,212 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 256 మందికి గానూ 236 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, పిడిఎఫ్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీడగ వెంకటేశ్వరరెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. **పిసిపల్లి :** ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టుభద్రులు మొత్తం 809 మందికి గానూ 566 మంది తమ ఓటు హక్కును వినియోగించారు. ఉపాధ్యాయ ఓటర్లు 32 మందికి గానూ 30 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. **చీమకుర్తి :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 2,009 పట్టభద్రుల ఓటర్లను గానూ 1,636 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 126 గానూ 123 మంది తమ ఓటు హక్కును వినియోగించ ుకున్నారు. ఓటింగ్ సరళిని జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రజా సంఘాల కార్యకర్తలను అడిగి ఓటింగ్ సరళి గురించి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఆయన సోదరి ధనలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే విజయకుమార్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

యర్రగొండపాలెంలో బారులు తీరిన ఓటర్లు

ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే స్వామి

శింగరాయకొండలో సిబ్బందికి సూచనలు చేస్తున్న సిఐ

దర్శిలో బారులు తీరిన ఓటర్లు

పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

పామూరులో ఇరు గ్రూపులకు సర్దిచెబుతున్న పోలీసులు

వైసిపి, టిడిపి నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ

- కనిగిరిలో సర్దిచెప్పిన పోలీసులు
- పొదిలిలో పోలీసులతో టిడిపి నాయకుల వాగ్వాదం

ప్రజాశక్తి-కనిగిరి

ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చేసుకుంది. పోలీసులు సర్ధిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది. పట్టభద్రుల ఓటర్లు మొత్తం 4,690 మందికి గానూ 3,430 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 480 మందికి గానూ 439 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. 91 శాతం పోలింగ్ నమోదైంది. పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి 39వ పోలింగ్ కేంద్రంలో మొదటి ఓటువేసి తన ఓటుహక్కును వినియోగించుకొన్నారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

అనుచరులతో కలిసి పోలింగ్ కేంద్రంలో వద్ద ఉన్న ఎమ్మెల్యే

కనిగిరిలో ఇరు గ్రూపులకు సర్ధి చెబుతున్న పోలీసులు

పోలింగ్ సరళిని పరిశీలించారు.

అధికార,ప్రతిపక్ష నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ

ప్రతిపక్ష నాయకులను పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉంచి, అధికారపక్ష నాయకులను పోలింగ్ కేంద్రం సమీపంలో ఉంచటం దారుణమంటూ టిడిపి నాయకులు అధికారులపై ఆగ్రహం చేశారు. వైసిపి నాయకులను అడ్డుకొన్నారు. దీంతో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి,టిడిపి నాయకులు, వైసిపి నాయకుల మద్ద కొద్దిపాటి ఘర్షణ చోటు చేసుకుంది. ఓటర్లును ప్రభావితం చేసేలా వైసిపి నాయకులు వ్యవహిరిస్తూంటే అధికారులు,పోలీసులు పట్టించుకోకుండా అధికార పక్షానికి వత్తాసు పకలడం సరికాదని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఇరు వర్గాలకు సర్ధిచెప్పిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

పొదిలిలో స్వల్ప ఉద్రిక్తత

పొదిలి : ఎమ్మెల్సీ ఎన్నికలు స్వల్ప ఉద్రిక్తత నడుమ ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఉపాధ్యాయ ఓట్లకు గానూ 199 మంది తమ ఓటు హక్కును వినియోగించకున్నారు. 35వ పోలింగ్ మొత్తం 1105 పట్టభద్రుల ఓట్లకు గానూ 868 ఓట్లు పోలయ్యాయి. 36వ పోలింగ్ కేంద్రంలో 1088 ఓట్లకు గానూ 730, 37వ పోలింగ్ కేంద్రంలో

పొదిలిలో పోలీసులతో టిడిపి నాయకుల వాగ్వాదం

547 ఓట్లకు గానూ 399 ఓట్లు పోలయ్యాయి.

మార్కాపురం ఎమ్మెల్సీ కుందురు నాగార్జున రెడ్డి తన అనుచరులతో పోలింగ్ కేంద్రం వద్ద వెళ్లాడు. ఈ విషయాన్ని గమనించిన టిడిపి నాయకులు కార్యకర్తలు లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, టిడిపి నాయకులకు తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్యేను బయటకు పంపకపోతే తాము లోపలికి వస్తామని టిడిపి నాయకులు చెప్పారు. దీంతో స్పందించి ఎస్ఐ మల్లికార్జున రావు ఎమ్మెల్యేను బయటకు పంపుతామని చెప్పడంతో టిడిపి నాయకులు శాంతించారు.

పోలింగ్ సరళి పరిశీలన

పోలింగ్ సరళిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి పరిశీలించారు.

బేస్తవారిపేట : మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. పట్టభద్రుల ఓటర్లు మొత్తం 1,363 మందికి గానూ 1,012 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 88 మందికి గానూ 83 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో వైసిపి అడ్డదారులు

ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్రం ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం అడ్డదారులు తొక్కినట్లు కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని 9 జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉంటుందని తెలిపారు. 6 నుంచి 10 వతరగతి చదువుకున్న వారికి కూడా ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించి దొంగ ఓట్లు వేయించిన ఘనత అధికార పార్టీకే దక్కుతుందన్నారు. ఎక్కడ చూసిన దొంగ ఓట్లు బయట పడినట్లు తెలిపారు. పెద్దఎత్తున డబ్బుల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒంగోలులో టిడిపి నాయకులపై దాడి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

హేయమని తెలిపారు. తిరుపతిలో పెద్దఎత్తున దొంగ ఓట్లు బయపడినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీసు ప్రవర్తించిన తీరు రాష్ట్రంలోని ప్రజలందరూ చూస్తున్నారన్నారు. శాసన మండలికి విద్యావంతులను పంపించాల్సి పోయి రౌడీలు గుండాలను పంపడం దారుణమన్నారు. ఈ సమావేశంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జి.రామయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అధికార దుర్వినియోగం పై
చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, మేయర్ గంగాడ సుజాత భారీ కాన్వాయ్‌లతో పోలింగ్ కేంద్రాల వద్ద పర్యటించడాన్ని ఆయన ఖండించారు. ఇది పూర్తిగా అధికార దుర్వినిగానికి పాల్పడటమే కాక ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆయన తెలిపారు. సెయింట్ థెరిస్సా పోలింగ్ కేంద్రం మొదట టిడిపి వారిని శిబిరం ఏర్పాటు చెయ్య నీయకుండా వైసిపి అడ్డుకుందని పోలీసులు జోక్యం చేసుకుని పక్క పక్కనే శిబిరాలు ఏర్పాటుకు అవకాశం కల్పించడదం ఘర్షణకు ప్రధాన కారణమన్నారు. ఈ విషయంలో పోలీసుల వైఖరిని వ్యతిరేకి స్తున్నామని తెలిపారు.ప్ర పశాంతంగా ఎన్నికలు నిర్వహించడంలో అధికారులు విఫలమయ్యారని ఈ సందర్భంగా కొండారెడ్డి విమర్శించారు.

పోలింగ్ కేంద్రాల్లో ఎస్‌పి సందర్శన

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎస్‌పి మల్లిక గర్గ్ నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భగా ఎస్‌పి మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా పోలింగ్‌కు ఆటంకాలు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఓటర్లతో నేరుగా మాట్లాడారు. అనంరతం ఎన్నికల సిబ్బందికితో మాట్లాడారు. విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నింబధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా గొడవలకు దిగితే వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. ఎస్‌పి వెంట ఎఎస్‌పి కె.నాగేశ్వరరావ ు(అడ్మిన్), డిఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి

అనూషకు బంగారు పతకం

ప్రజాశక్తి-పిసిపల్లి

చెన్నైలో 82వ అఖిల భారత ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్స్ సోమవారం నిర్వహిం చారు. ఈ పోటీల్లో పిసిపల్లి మండలం పెదఇర్లపాడుకు చెందిన మల్లాల అనుష త్రిపుబుల్ జంప్‌లో 13.45 మీటర్లు దూకి రికార్డును తిరగరాసి బంగారు పతకాన్ని సాధించింది. బంగారు పతకం సాధించిన సందర్భంగా అనూషకు పలువురు అభినందనలు తెలిపారు.

అనూష

19న 'మట్టి బండి' పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'భాషావిభూషణ' డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రచించిన 'మట్టిబండి' అనే కావ్యానికి నాగభైరవ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 19న స్థానిక అంబేద్కర్ భవన్‌లో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సభకు తేళ్ళ అరుణ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని, డాక్టర్ నూనె అంకమ్మరావు సంచాలకత్వంలో జరిగే ఈ సభకు నల్లూరి వెంకటేశ్వర్లు, ఈదర హరిబాబు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

:మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్ కార్యదర్శి రాజా

బధిరుల పాఠశాలలో అన్నదానం

ప్రజాశక్తి-చీమకుర్తి

కుమ్మరి మొల్లమాంబ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం, ఆర్‌ఆర్ ఇంగ్లీషు అకాడమి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ కార్యదర్శి మాడపాకుల రాజా మాట్లాడుతూ మొల్లమాంబ పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి పేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు తొగటిశ్రీను, ఇజ్జగిరి శ్రీనివాసరావు, ఇజ్జగిరి రమేష్,కె.సుబ్రహ్మణ్యం, ఇజ్జగిరి రామకోటేశ్వరరావు, పారెళ్ళ శ్రీను,శివ, బాలు పాల్గొన్నారు.

శేషవాహనంపై ఊరేగుతున్న వెలుగొండస్వామి

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

శ్రీలక్ష్మి సమేత వెలుగొండస్వామి సోమవారం శేషవాహనం ఊరేగారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా మారెళ్ల నాగవెంకట దిలీప్‌కుమార్, మారెళ్ల నాగేశ్వరావు, తిరుపతిరావు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు వ్యవహరించారు. గ్రామలు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యమ్రంలో ఆలయ ఇఒ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

ప్రజాశక్తి-చీరాల

చీరాల ప్రాంతంలో నిర్వహించిన ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రెవెన్యూ పోలీస్ అధికారుల పర్యవేక్షణలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ఎన్ఆర్అండ్‌పిఎం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 9 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 700 మంది సిబ్బందిని, ఎస్ఐలను, ఇరవై మంది సిఐలను, ముగ్గురు డిఎస్పీ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పర్యటించిన వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని అన్నారు.

చీరాల పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

వృద్ధులను వీల్ చైర్‌లో పోలింగ్ కేంద్రానికి తీసుకు వెళుతున్న దృశ్యం

పోలయిన ఓట్ల వివరాలు

చీరాల మండలంలో మొత్తం తొమ్మిది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 45 బూత్‌లో మొత్తం 505 ఓట్లు ఉండగా 458 ఓట్లు (90 శాతం) పోలయ్యాయి. అదేవిధంగా 93 బూత్‌లో 830కి గాను 562 పోల్ అయ్యాయి. 93ఎ బూత్‌లో 847కి గాను 553 పోల్ అయ్యాయి. 94 బూత్‌లో 780కి గాను 526 పోల్ అయ్యాయి. 94ఎ బూత్‌లో 794 గాను 550 పోల్ అయ్యాయి. 95 బూత్‌లో 1293 గాను 945 పోల్ అయ్యాయి. 96 బూత్‌లో 1307 గాను 913 పోల్ అయ్యాయి. 97 బూత్‌లో 820 గాను 608 పోల్ అయ్యాయి. 98 బూత్‌లో 743 గాను 549 పోల్ అయ్యాయి. మొత్తంగా గ్రాడ్యుయేట్ పోలింగ్ శాతం 70.78 శాతం, ఉపాధ్యాయ పోలింగ్ 92.43 శాతంగా నమోదు అయ్యింది.

మార్టూరు రూరల్: తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని 2,253 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ నంబర్ 106లో 1210, బూత్ నంబర్ 107లో 887 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా బూత్ నంబర్ 51లో 151 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఎన్నికల గడువు ముగిసే సమయానికి 106వ బూత్‌లో 710 మంది, 107వ బూత్‌లో 482 మంది పట్టభద్రుల ఓట్లు మొత్తం 1,192 పోలయ్యాయి. అదే సమయానికి 51వ బూత్‌లో 151 ఉపాధ్యాయ ఓటర్లకు గాను 144 ఓట్లు పోలయ్యాయి. అందులో 90 మంది పురుష ఓట్లు, 54 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పోలింగ్ గడువు ముగిసే సమయానికి పాఠశాల మెయిన్ గేట్‌ని అధికారులు మూసి వేశారు. ఆ సమయానికి పాఠశాల ప్రాంగణంలో క్యూలో ఉన్న షుమారు 350 మంది ఓటర్లకు ఎన్నికల అధికారులు స్లిప్పులు పంపిణీ చేసి ఓటింగ్‌కు అనుమతించారు. ఒక్కొక్క ఓటు వేయడానికి సగటున 7 నిముషాల నుంచి 10 నిముషాలు సమయం తీసుకోవడంతో ఉదయం నుంచి వోటింగ్ సరళి నింపాదిగా సాగింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి అనూహ్యంగా పట్టభద్రుల ఓటర్లు ఓటింగ్ కోసం బారులు తీరారు. టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 107 బూత్‌లో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

పంగులూరు: పంగులూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, సోమవారం జరిగిన శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రులకు రెండు బూత్‌లు కేటాయించగా, ఉపాధ్యాయులకు ఒక బూత్‌ను కేటాయించారు. మొదట్లో 10 గంటల వరకు మందగొండిగా సాగిన పోలింగ్, 11 గంటల నుంచి ఓటర్లు బారులుతీరి, ఎండను కూడా లెక్కచేయకుండా ఓటింగ్‌లో పాల్గొన్నారు. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా శాసనమండలి ఎన్నికలు జరిగాయి. పట్టభద్రులకు కేటాయించిన 102 నంబర్ బూత్‌లో 708 ఓట్లకు గాను 575 పోలయ్యాయి. 103 నంబర్ పోలింగ్ బూత్‌లో, 780 ఓట్లకు గాను 611 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి కేటాయించిన 48వ నెంబర్ బూత్‌లో, 58 ఓట్లకు గాను 56 ఓట్లు పోలయ్యాయి. రెండు ఓట్లు మాత్రం పోల్ కాలేదు. గత ఎమ్మెల్సీ ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి ఓటింగ్ బాగా జరిగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

వేటపాలెం: వేటపాలెం మండలంలో రామన్నపేట ఎస్‌టి ఆశ్రమ పాఠశాల ఆవరణలోని మూడు పోలింగ్ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లకు, రామన్నపేట పంచాయతీ కార్యాలయం వెనుకవైపు ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలో టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల బూత్‌లు ఏర్పాటు చేశారు. ఆశ్రమ పాఠశాలలోని పోలింగ్ బూత్ 99లో 949 గ్రాడ్యుయేట్ ఓట్లకు గాను 684 ఓట్లు పోలయ్యాయి. బూత్ 100లో 830 టీచర్ ఓట్లకు గాను 606 ఓట్లు పోలయ్యాయి. 100ఎ బూత్‌లో 897 గ్రాడ్యుయేట్ ఓట్లకు గాను 664 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 2,676 ఓట్లకుగాను 1954 ఓట్లు (73 శాతం) పోలయ్యాయి. టీచర్స్ బూత్‌లో 248 ఓట్లకు గాను 238 ఓట్లు పోలయ్యాయి. ఈ పోలింగ్ బూత్‌లను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. సెల్‌ఫోన్లు ఉన్నవారిని లోపలికి అనుమతించకపోవడంతో వారు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. మొబైల్‌ను ఉంచేందుకు కౌంటర్‌ను ఏర్పాటు చేయకపోవడం ఇబ్బందులకు కారణమయ్యింది. కొత్తపేట, అక్కాయపాలెం, పాపాయిపాలెం, దేశాయిపేట, పందిళ్లపల్లి గ్రామాల నుంచి వచ్చిన ఓటర్లు సెల్‌ఫోన్లు భద్రపరచు కోవడానికి తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. మండల స్థాయి అధికారులు తహశీల్దారు జి మహేశ్వరి, ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, డిఎల్‌పిఒ కె శ్రీనివాసరావు మరికొందరు సిబ్బంది ఐడి కార్డులు లేకుండానే బూత్‌ల్లోకి రాకపోకలు సాగించడం విశేషం.

అద్దంకి: పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 4 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద సిఐ రోశయ్య ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ పటిష్ట భద్రత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రెవెన్యూ అధికారులు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఓటర్లకు మంచి నీటి సదుపాయం కల్పించారు. పట్టణంలోని 41వ బూత్ ఉపాధ్యాయ ఓట్లు మొత్తం 351 ఓట్లకు గాను పురుషులు 205, మహిళలు 132 మొత్తం 337 ఓట్లు పోలయ్యి 95.46 శాతంగా నమోదయింది. 89 బూత్‌లో పురుషులు 766, మహిళలు 308 మొత్తం 1074 ఓట్లకు గాను పురుషులు 578, మహిళలు 224 మొత్తం 802 ఓట్లు పోలయి 74.67 శాతంగా నమోదయ్యింది. 87 బూత్‌లో పురుషులు 827, మహిళలు 479 మొత్తం 1306 ఓట్లకు గాను పురుషులు 635, మహిళలు 378 మొత్తం 1013 ఓట్లు పొలయ్యి 77.56 శాతంగా నమోదయ్యింది. 88 బూత్‌లో పురుషులు 745, మహిళలు 492 మొత్తం 1237 ఓట్లకు గాను పురుషులు 554, మహిళలు 257 మొత్తం 911 ఓట్లు పోలయ్యి 73.56 శాతం ఓటింగ్ శాతం నమోదయ్యింది. మొత్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు 3,617 గాను 2,726 ఓట్లు పోలయ్యి 75.36 శాతంగా నమోదయ్యింది.

మేదరమెట్లలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎఎస్‌పి మహేష్ - మేదరమెట్ల

వేటపాలెంలో పోలింగ్ బూత్‌లు పరిశీలిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

మార్టూరులో బారులు తీరిన ఓటర్లు

పంగులూరులో ఓటర్ల క్యూ

యద్దనపూడిలో కార్యకర్తలతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

చలో మచిలీపట్నం విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

మాట్లాడుతున్న జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మహేష్

జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మచిలీపట్నంలో మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజలకు సేవలు అందించాలనే ఆశయంతో రాజకీయాలలోకి వచ్చారని చెప్పారు. నియోజకవర్గంలోని చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం, రేపల్లె నుంచి సుమారు 200 వాహనాలతో భారీ ర్యాలీతో పార్టీ శ్రేణులు మచిలీపట్నం వెళుతున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీ మోపిదేవితో నజీర్ అహ్మద్

వైసిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా నజీర్ అహ్మద్

ప్రజాశక్తి-నిజాంపట్నం

వైసీపీ బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా బావోజీపాలెం సర్పంచ్ మహ్మద్ నజీర్ అహ్మద్ నియమిస్తూ వైసీపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్ సోమవారం రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావును నిజాంపట్నంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మోపిదేవి మాట్లాడుతూ యువకుడు, విద్యావం తుడైన మహ్మద్ నజీర్ అహ్మద్‌ను అధిష్టానం గుర్తించి జిల్లా మైనార్టీ విభాగానికి అధ్యక్షుడిగా అవకాశం కల్పించటం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి నజీర్ అమ్మద్ కృషి చేయాలని చెప్పారు. అనంతరం నజీర్ ఎంపీ మోపిదేవి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. తన నియామకా నికి కృషి చేసిన రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావుకు, వైసీపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి కోసం కృషి చేసినవారికి గొట్టిపాటి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అద్దంకి: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గత పదిహేను రోజుల నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టి నిరంతరం శ్రమించిన నియోజకవర్గంలోని ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పేరుపేరునా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్లకి ఓటు వేసిన ఓటరు మహాశయులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.



మార్టూరులో ఓటు హక్కు వినియోగించుకున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు - మార్టూరు రూరల్

ఒంగోలు, పివిఆర్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

యర్రగొండపాలెంలో ఓటు వేసిన మంత్రి సురేష్

ఓటెత్తారు..!

- గ్రాడ్యుయేట్ పోలింగ్ 69.23 శాతం
- ఉపాధ్యాయుల పోలింగ్ 91.40
- ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

మార్కాపురంలో వికలాంగుడిని ఓటేసేందుకు తీసుకొస్తున్న పోలీసులు

ఓటు వేస్తున్న జేసీ అభిషిక్త్ కిషోర్

ఓటేసిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శాసనమండలి ఎన్నికలలో ఓటర్లు పోటెత్తారు. జిల్లావ్యాప్తంగా చెదురుమొదురు సంఘటనలు మినహా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు బారులు తీరి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు మహిళలు ఆసక్తి కనబరిచారు. పట్టభద్రులు పోలింగ్ శాతం 69.23 కాగా, ఉపాధ్యాయుల పోలింగ్ శాతం 91.40గా నమోదైంది. 498 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోకపోవటం గమనార్హం.

జిల్లాలో తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మార్కాపురం, కనిగిరి, ఒంగోలు రెవెన్యూ డివిజన్ల పరిధిలో జరిగిన ఎన్నికలకు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్, జిల్లా ఎస్‌పి మలికగార్గ్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఒంగోలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల తీరును కలెక్టర్ దినేష్‌కుమార్ పర్యవేక్షించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 8 గంటలకు మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నం 11 గంటల తరువాత ఊపందుకుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ లైన్‌లలో గంటల తరబడి నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలువురు ఓటర్లు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నుంచి వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవటం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికలలో మహిళలు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు.

గ్రాడ్యుయేట్ పోలింగ్ 69.23 శాతం

జిల్లాలో పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపలేదు. జిల్లాలో 82,225 మంది పట్టభద్రులు ఉండగా, 56,928 మంది మాత్రమే ఓటు వేశారు. ఎన్నికలలో 69.23 శాతం పోలింగ్ నమోదైంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్ 28 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 21,372 మంది ఉండగా 15,467 మంది పురుషులు, 5904 మంది మహిళలు, మూడో తరం ఒక్కరు ఉన్నారు. వీరిలో 15,021 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 10,775 మంది, మహిళలు 4248 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 70.28 శాతం పోలింగ్ నమోదైంది. కనిగిరి రెవెన్యూ డివిజన్ 24పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 20,843 మంది ఉండగా 15003 మంది పురుషులు, 5839 మంది మహిళలు, మూడో తరం ఒక్కరు ఉన్నారు. వీరిలో 14,154 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 10,147 మంది, మహిళలు 4007 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 67.91 శాతం పోలింగ్ నమోదైంది. ఒంగోలు రెవెన్యూ డివిజన్ 46 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 40,010 మంది ఉండగా 25,233 మంది పురుషులు, 14,774 మంది మహిళలు, మూడో తరం 3 ఉన్నారు. వీరిలో 27,753 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 17,988 మంది, మహిళలు 9765 మంది ఓటు వేయగా 69.37 శాతం పోలింగ్ నమోదైంది.

ఉపాధ్యాయుల పోలింగ్ 91.40 శాతం

ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లాలో 5789 మంది ఉపాధ్యాయులు ఉండగా, 5291 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయుల పోలింగ్ శాతం 91.40గా నమోదైంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్ 13 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఉపాధ్యాయ1764 మంది ఉండగా, 1213 మంది పురుషులు, 551 మంది మహిళలు, ఉన్నారు. వీరిలో 1633 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1143 మంది, మహిళలు 510 మంది ఓటు వేయగా 93.71 శాతం పోలింగ్ నమోదైంది. కనిగిరి రెవెన్యూ డివిజన్ 13 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఉపాధ్యాయఓటర్లు 1353 మంది ఉండగా 905 మంది పురుషులు, 448 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 27,753 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 847 మంది, మహిళలు 421 మంది ఓటు వేయగా 93.72 శాతం పోలింగ్ నమోదైంది. ఒంగోలు రెవెన్యూ డివిజన్ 14 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు 2672 మంది ఉండగా 1573 మంది పురుషులు, 1099 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 2370 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1464 మంది, మహిళలు 906 మంది ఓటు వేయగా 88.70 శాతం పోలింగ్ నమోదైంది.

ఓటు వేసిన ప్రముఖులు

మంత్రి ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్ ఒంగోలు సిఎస్ఆర్ శర్మ కళాశాల ఆవరణలో వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలులోని సెయింట్ థెరిస్సా హైస్కూలులో, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత సిఎస్ఆర్ శర్మ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటేసేందుకు వచ్చిన వికలాంగురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

బాపట్లలో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ విజయకష్ణన్ వెల్లడించారు. సోమవారం జిల్లాలోని చిన్నగంజాం, వేటపాలెం మండలాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13 మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. ఎమ్మెల్సీ ఓటర్లుకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులకు వీల్ చైర్స్ మరియు ర్యాంప్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతాచర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్ల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాల పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నగంజాం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ బిల్డింగ్‌లో ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతున్న కేంద్రాలను పరిశీలించారు. అనంతరం వేటపాలెం మండలం రామన్నపేట లోని ఏ.పి.గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో పోలింగ్ జరుగుతున్న రెండు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో శాసనమండలి ఎన్నికలు జరుగుతున్న ఇంకొల్లు, వేటపాలెం, చీరాలలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ వకుల్‌జిందాల్ సోమవారం పరిశీలించారు. జిల్లాలోని 40 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలించే క్రమంలో సమస్యాత్మకమైన ప్రాంతాలుగా ఉన్న ఇంకొల్లు, వేటపాలెం, చీరాలలోని పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి.. పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. క్యూలైన్‌లు, ఎన్నికల తీరును భద్రత చర్యలను పర్యవేక్షించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు భద్రతాపరమైన సూచనలు చేశారు. జిల్లాలోని 13 మండలాలలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయన్నారు.

నిబంధనలు అతిక్రమించి కట్టడాలు చేస్తే కఠిన చర్యలు

కమిషనర్ వెంకటేశ్వరరావు

కట్టడాలను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో నిబంధనలు అతిక్రమించి కట్టడాలు చేసే భవనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. నగరంలోని మంగమూరు రోడ్డులో నిర్మాణంలో ఉన్న అల్కపురి విల్లాస్, చెన్నకేశవస్వామి లే అవుట్‌లో నిర్మిస్తున్న పలు బహుళ అంతస్తుల భవనాలను కమిషనర్ సోమవారం పరిశీలించారు. చెన్నకేశవస్వామి లే అవుట్‌లో నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు చేస్తున్న భవనాన్ని పరిశీలించి పనులు నిలుపుదల చేయాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట పట్టణ ప్రణాళికా విభాగం అసిస్టెంట్ సిటీప్లానర్ కె.వెంకటేశ్వర్లు, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్ సునీల్, పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.